జ్వాల దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 09 12 2025

సంపుటి 1 సంచిక 19

పేజీలు : 04

RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు

7337546647

(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)

బెంగళూరు తర్వాత హైదరాబాదే: డీకే శివకుమార్

దేశీయ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం వాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందన్నారు.

4

ఫ్యూచర్ సిటీకి అన్నపూర్ణ స్టూడియో తరలింపు

ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు

4

గ్రామ పంచాయతీ ఎన్నికలా..? లేక అసెంబ్లీ ఎన్నికలా...?

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం మేజర్ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల ప్రచార హోరు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి.రాష్ట్రమంతట మొదటి విడత స్థానిక ఎన్నికల ప్రచారాలు కొనసాగుతుంటే ములుగు నియోజక వర్గంలోని ఏటూరు నాగారం మేజర్ గ్రామ పంచాయితీ ప్రచారాలు అసెంబ్లీ ఎన్నిలను తలపిస్తున్నాయి.

3

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం..

3 మెగా గోల్స్ కోసం 2 రోజులపాటు ప్రతిష్టాత్మక సదస్సు

- కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం లక్ష్యం.
- గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరు.
- దాదాపు 6,000 మంది పోలీసు సిబ్బంది విధుల్లో.

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభమైంది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం మధ్యాహ్నం ఈ సదస్సును ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో రెండు రోజులు (డిసెంబర్ 8, 9 తేదీల్లో) ఈ సమ్మిట్ నిర్వహిస్తోంది. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకొని తెలంగాణ ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

దశ, హైదరాబాద్:

2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. మహిళా రైతులను ప్రోత్సహిస్తున్నాం. వారికి బస్సులను సైతం ఇచ్చి ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్నాం. కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మౌలిక వసతుల కల్పనకు, రోడ్లు, రైల్వే, విమానాశ్రయాలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని' గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.ఆరు ఖండాల నుంచి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, కీలక వ్యక్తులు

మిగతా4వ పేజీలో

వందేమాతరం నివాదంతో ప్రాణత్యాగాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

దశ, హైదరాబాద్:

లోక్‌సభలో వందేమాతరంపై చర్చ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చను ప్రారంభించారు. ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ, 'మన అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధులు వందేమాతరం అని నినదించి ఉరిశిక్షను స్వీకరించారు. వివిధ జైళ్లలో ఇది జరిగింది. కానీ అందరి నోటా మంత్రం ఒక్కటే వందేమాతరం. అదే సమయంలో స్వాతంత్ర్య పోరాటంలో ప్రారంభించిన, వందేమాతరం పేరుతో ఉన్న వార్తాపత్రికలు కొన్ని ఉన్నాయని' ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్య పోరాటం సమయంలో ఈ వార్తాపత్రికలను ఎవరు ప్రారంభించారో తెలుసుకుందాం, దీని గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో మాట్లాడారు.

శివారు ప్రాంతాల్లో కనిపించని హడావిడి..

- మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం.
- పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి అవకాశాలను దెబ్బతీసిందని ఆవేదన.

దశ, హైదరాబాద్:

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం ఏర్పడింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఆశావహులు ఉత్సాహంగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, మేడ్చల్ జిల్లా నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. మేడ్చల్ హైదరాబాదు జిల్లాల్లో పంచాయతీలు లేనందున ఎన్నికల సందడి లేదు. ఎన్నికల నియమావళి కూడా అమలులో లేదు. జిల్లాలో గతంలో 61 గ్రామపంచాయతీలు, ఐదు మండలాలు ఉండేవి.వీటన్నింటినీ సమీప మున్సిపాలిటీలలో విలీనం చేశారు. కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. దీంతో జిల్లాలోని నిజాంపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి,

మిగతా4వ పేజీలో

అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం

: మాజీ మంత్రి హరీశ్ రావు

దశ, హైద్రాబాద్ : సిఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ పాలన ఇది అని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రెండేళ్లలోరేవంత్ ఆత్మస్తుతి, పరనింద తప్ప మరొకటి లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ ప్రారంభించిన స్కీములన్నీ అటకెక్కించారని విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది? అని అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రోడ్లు, స్కూళ్లు, ప్రాజెక్టులు అన్నీ ఆగిపోయాయని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు,

4వ పేజీలో

గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్

దశ, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ ను ప్రారంభిం చడం సంతోషంగా ఉందన్నారు. 2047కు తెలంగాణ త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకనామీని చేరుకోవాలని ఆశిస్తున్నానని.. సిఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని గవర్నర్ అన్నారు. కాగా, సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులతోపాటు కర్నాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, దేశ విదేశీ కంపెనీ ప్రతినిధులు, పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ ప్రారంభానికి ముందు తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్నిసిఎం రేవంత్ ఆవిష్కరించారు

ఐఏఎస్ ఆమ్రపాలికి హైకోర్టు షాక్

ఏపీకి ఆమ్రపాలి.

దశ, హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ అక్టోబరులో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై డీవోపీటీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరపు న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం పై.. విచారణకు సుప్రీంకోర్టు నో..

దశ, న్యూఢిల్లీ:

ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభంపై విచారణ జరిపించేందుకు సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఒక న్యాయవాది తన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముందు ఉంచారు. దీనిపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. విమానయాన సంస్థను నడపడం కోర్టు పని కాదన్నారు. ఖచ్చితంగా ఇది తీవ్రమైన సమస్యగా కనిపిస్తోంది, అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కొన్ని చర్యలు తీసుకుంది. కేంద్రం సకాలంలో చర్యలు తీసుకున్నట్లు

మిగతా 4 లో

దశ
నిజం.. నిర్భయంగా..

మణుగూరులో పోలీసుల కవాతు

❖ భద్రతా చర్యల్లో భాగంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి

దశ, మణుగూరు: గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మణుగూరు పోలీస్ సబ్‌డివిజన్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం భారీ కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో చట్టం-శాంతి భద్రతా నిర్వహణలో భాగంగా చేపట్టిన ఈ కవాతులో పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా పాల్గొన్నారు. కవాతుకు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి నేతృత్వం వహించారు. సీఐ నాగబాబు, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై నాగేష్ కుమార్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై రాజేష్, ఏఎస్ఐలు శాంతి, జ్యోతి, రామచంద్రారెడ్డి, నిరోష, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసు దళాల మోహరింపు, శాంతి భద్రత కట్టుదిట్టం, అసాంఘిక శక్తులను అదుపులో ఉంచేందుకు అవసరమైన చర్యల్లో భాగంగా ఈ కవాతు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలా..? లేక అసెంబ్లీ ఎన్నికలా...?

❖ ఏటూరునాగారం లో...మేజర్ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల ప్రచార హోరు.

దశ, ములుగు: ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మేజర్ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల ప్రచార హోరు అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి.రాష్ట్రమంతట మొదటి విడత స్థానిక ఎన్నికల ప్రచారాలు కొనసాగుతుంటే ములుగు నియోజక వర్గంలోని ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయితీ ప్రచారాలు అసెంబ్లీ ఎన్నిలను తలపిస్తున్నాయి. బీఆరెస్ పార్టీ నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనర్సింహారావు సతీమణి శ్రీలత బరిలో నిలవగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేంధర్ సతీమణీ శ్రీలతను బరిలో నిలిపారు.బీఆరెస్ వర్సెస్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నడుమ కాకుండా మంత్రి సీతక్క, జిల్లా బీఆరేస్ అధ్యక్షులు కాకులమరి లక్ష్మీనర్సింహారావు నడుమ పోటీల కనపడుతుంది.ఈ స్థానిక ఎన్నికల ప్రచారంలో బీఆరెస్ అధ్యక్షులు లక్ష్మీనర్సింహారావు సతీమణీ సర్పంచ్ అభ్యర్థీ శ్రీలతతో కలిసీ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేపడుతుండగా ప్రజలు వారిని ఆదరిస్తున్నారు.ఏ ఇంటి గడప తొక్కినా వారు చేసిన సేవలను గుర్తు చేస్తున్న ఆదరణతో ప్రచారంలో ముందుకెళుతున్నారు.ఇదిలా ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థీ ఏకంగా మంత్రి సీతక్కను ప్రచారంలోకి దింపేశాడు. ఇంటింటి ప్రచారంలో తిరుగుతున్న సీతక్కకు ఓటర్ల నుండి కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు, పథకాల పై నిలదీస్తున్నారు.సమాదానం చెప్పకుండా సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకుంటే మీకు అన్నీ వస్తాయని సీతక్క నమ్మబలికారు.ప్రజల నుండి వస్తున్న నిరసన సెగను కవరేజీ చేస్తున్న మీడియాను సైతం మంత్రి గన్ మెన్స్ అడ్డుకుంటున్నారు.అంతేకాకుండా మంత్రి ప్రచారంలో ఉన్నంత వరకు మిగితా పార్టీల ప్రచార రథాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. నిరసన సెగతో మళ్లీ ప్రచారంలోకి తిరిగి రాని సీతక్క మరుసటి రోజు తన తనయుడు సూర్యను ప్రచారంలోకి దింపింది ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సూర్యను కూడా ఓటర్లు నిలదీయడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓటర్ల పై దురుసుగా మాట్లాడుతూ అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో ఆగ్రహించిన ఓటర్లు సీతక్క తనయుడైన సూర్యను కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అడుగుతూ రైతుబంధు, బోనస్ డబ్బులు, వ్యవసాయానికి ఉచిత కరంటు, పించన్ పెంపుల పై నిలదీయడంతో సమాదానం లేకుండా జారుకున్నారు.

మరికొన్ని వార్డులలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలను కడిగిపడేసిన ఓటర్లు సమాదానాలు చెప్పకుండా గల్లీల్లోకి జారుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు.మొత్తానికి ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయితీ స్థానాన్ని చాలెంజ్ గా తీసుకున్న సీతక్కకు నిరసన సెగలే ఎదురుతున్నాయి.ఒకరు జిల్లా అధ్యక్షుడు, మరొకరు మంత్రి సీతక్క ప్రధాన అనుచరుడు గ్రామ ప్రజలు ఏవరిని ఆదరిస్తారు అనేది వేచి చూడాలి.

పెద్దాపూర్ లో ప్రచారం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

దశ, మెట్ పల్లి : మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం చేపూరి సుమలత-జీవన్ రెడ్డి ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. అదే విధంగా కొండ్రికర్ల గ్రామంలో మెండే రమేష్ లేడీపర్సు గుర్తుకు ఓటు వేసి విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కే.సీ.ఆర్ పదేళ్ల ప్రజా సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పాత్ర, స్థానిక అభ్యర్థుల సేవాస్ఫూర్తి, అభివృద్ధి సంకల్పం గురించి ఎంతో హృద్యంగా, స్పష్టంగా వివరించారు. అభ్యర్థులు గెలిస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని ప్రజలకు నమ్మకాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

దశ, జగిత్యాల: బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుని ఆటో డ్రైవర్ మృతి

దశ, రాజన్న సిరిసిల్ల: ఎల్లారెడ్డిపేట మండలం విషాదం చోటు చేసుకుంది. గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పాటి సురేందర్ (42) ఆదివారం ఇంట్లో చికెన్‌తో అన్నం తింటుండగా.. చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరాడక అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో అతని కుటుంబం విషాదంలో మునిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

నామినేషన్ల ఉపసంహరణపై అధికారుల సమీక్ష

❖ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పర్యటన

దశ,అడ్డగూడూరు: మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పనితీరును పరిశీలించేందుకు గౌరవ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియకు సంబంధించిన రిపోర్టులను సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, క్రమపద్ధతి, శాస్త్రీయ విధానాలు పాటించాలని సూచించారు.అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ గారు నామినేషన్ల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ, ఉపసంహరణ ప్రక్రియలలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం ప్రతి దశను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు.విభాగాలువారీగా అధికారులు తమకు సంబంధించిన పనితీరును వివరించగా, అదనపు కలెక్టర్ అవసరమైన చోట సలహాలు, మార్గదర్శకాలు ఇచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పాక్షికంగా జరగాలని లక్ష్యంగా పెట్టుకొని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులందరికీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజా నమ్మకాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంపీడీవో , ఎమ్మార్వో , ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

చదరంగంలో చిచ్చర పిడుగులు

❖ రాష్ట్ర స్థాయి చదరంగ పోటీ ల్లో అద్భుత ప్రదర్శన
❖ రాపిడ్ జూనియర్ విభాగంలో బహుమతులు, నగదును గెలుచుకున్న బాలురు

దశ, సూర్యాపేట ప్రతినిధి: డాని చెస్ అకాడమీ హైదరాబాద్ కూకట్పల్లి వారు నిజాంపేట్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగా పోటీల్లో సూర్యాపేట రాడికల్ చెస్ అకాడమీకి చెందిన మల్లికంటి హేమాన్షు ఓపెన్ క్యాటగిరి అండర్ సిక్స్ విభాగంలో మొదటి బహుమతి,జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి 1200 రూపాయల క్యాష్ ప్రైస్, ఓపెన్ విభాగంలో బొడ్డు రితీష్ నందన్ అండర్ 7 మొదటి బహుమతి, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గెలుపొంది 1500 రూపాయలను గెలుచు కున్నారు. జూనియర్స్ విభాగంలో అండర్ నైన్ క్యాటగిరి లో జి జిగ్నేశ్ దేవ్ వర్మ ప్రథమ బహుమతిని గెలుపొందారని వారి కోచ్ ఎడవెల్లి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి విజయం పట్ల తల్లిదండ్రులు, తోటి క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

రియాల్టర్ హత్య..

❖ నరికి, తుపాకీతో కాల్చి... పట్టపగలే నడిరోడ్డుపై ఘాతుకం

దశ, హైదరాబాద్: మేడ్చెల్ జిల్లా , జవహార్ నగర్ పీఎస్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకట రత్నం అత్యంత కిరాతకంగా హత్యకు గురైయ్యారు. సాకేత్ కాలనీలో పోస్టల్ బిల్లా బాంగ్ స్కూల్ వద్ద తన కూతురుని యాక్టీవా బైక్ పై దింపి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్కూల్ లో పాపను దించి అలా స్కూల్ దాటిన కొద్ది క్షణాల్లో తండ్రి వెంకట రత్నం ప్రాణాలు తీసారు. పక్కా ప్లాన్ ప్రకారం ముందుగా స్కూల్ సమీపంలో మాటువేసిన దుండగులు , వెంకటరత్నం బైక్ ను వెంబడించారు. ఆటోలో నలుగురు, బైక్ పై మరో ఇద్దరు ఫాలో అవుతూ వచ్చారు. స్కూల్ దాటిన కొద్ది సేపటికే ముందుగా బైక్ పై ఉన్న దుండగులు వెంకటరత్నంపై తుపాకీతో కాల్పులు జరిపారు.కాల్పుల దాటికి బైక్ పై నుండి క్రింద పడిన వెంకటరత్నంపై వెంటనే ఆటోలో వచ్చిన నలుగురు దుండగలు, తమ వెంట తెచ్చుకున్న కత్తులతో అత్యంత కిరాతంగా నరికి చంపారు.నడి రోడ్డుపై చుట్టూ జనసంచారం ఉండగానే రియల్టర్ హత్యకు గురుకావడంతో స్థానికులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. హత్యను అడ్డుకునే సహాసం ఎవరూ చేయలేకపోయారు. హత్య జరిగిన తీరును పరిశీలించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

తెలంగాణ రాష్ట్ర రహదారుల్లో సరికొత్త శకం

❖ అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లు

దశ, హైదరాబాద్: తెలంగాణలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కీలకమైన హైదరాబాద్ విజయవాడ నేషనల్ హైవే ను 8 లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించి డీపీఆర్ తయారీ జరుగుతోంది. డీపీఆర్ ఖరారైన తర్వాత నిధులు మంజూరై.. నిర్మాణ పనులు వేగవంతం అవుతాయి. ఈ విస్తరణతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని.. వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర రహదారుల రంగంలో సరికొత్త శకం మొదలుకానుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కలిపే కీలకమైన 'జాతీయ రహదారి 65 (NH65)'పై భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

రవాణా రంగానికి జీవనాడిగా భావించే హైదరాబాద్ విజయవాడ నేషనల్ హైవేను ఏకంగా 8 లైన్ల రహదారిగా విస్తరించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ. 10,400 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ రహదారిని ఎనిమిది లైన్ల వరకు విస్తరించడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాక.. ఈ మార్గంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది. డీపీఆర్ ఖరారు అయిన వెంటనే.. జాతీయ రహదారుల సంస్థ (NHAI) లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయడంతో... సాంకేతిక ఆమోదం లభిస్తుంది. సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే.. ప్రాజెక్టును టెండరింగ్ ప్రక్రియ ద్వారా నిర్మాణ సంస్థలకు అప్పగిస్తారు. ఆ తర్వాత.. భూసేకరణ వంటి అంశాలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నారుఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ (R&B) నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో రికార్డులను సృష్టిస్తూ వేగంగా దూసుకుపోతోంది.

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం హైదరాబాద్‌తో అనుసంధానించాలనే లక్ష్యంతో కొత్త జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణాలను, ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నారు. హైదరాబాద్ విజయవాడ కారిడార్ విస్తరణతో ఈ మార్గంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు ఇతర వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుంది.ఎనిమిది లైన్ల రహదారి వలన హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్యాసింజర్ వాహనదారులు, అలాగే వస్తు రవాణా చేసే లారీలు వేగంగా.. సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. తద్వారా.. ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయి.

ఫ్యూచర్ సిటీలో ఇంటర్నేషనల్ స్టేడియం

❖ 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం
❖ 18 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఒక గోల్ఫ్ కోర్స్‌ను కూడ

దశ, హైదరాబాద్: విజన్2047 పేరుతో రూపొందిస్తున్న అభివృద్ధి ప్రణాళికలో, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెట్రోపాలిస్‌గా తీర్చిదిద్దడానికి క్రీడా మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా.. నగర శివారులో అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలకు అనుగుణంగా భారీ నిర్మాణాలను చేపట్టడానికి రూపకల్పన చేశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను కేవలం ఆర్థిక కేంద్రంగానే కాక, వినోదం.. క్రీడలకు కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ డిస్ట్రిక్ట్‌లో ముఖ్యంగా రెండు భారీ క్రీడా ప్రాజెక్టులను నిర్మించనున్నారు.

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

దేశంలోనే అత్యాధునికమైన,ప్రపంచ స్థాయి మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్టేడియం నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్‌లో రెండు అంతర్జాతీయ స్టేడియాలు (ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంతో పాటు) ఉంటాయి.

గోల్ఫ్ కోర్స్

ప్రముఖ క్రీడలలో ఒకటైన గోల్ఫ్ క్రీడను ప్రోత్సహించేందుకు 18 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఒక గోల్ఫ్ కోర్స్‌ను కూడా ఇదే ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇది నగరంలో గోల్ఫ్ క్రీడాభిమానులకు, అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్‌లకు దోహదపడుతుంది. ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఈ క్రీడా సదుపాయాలతో పాటు వినోదాత్మక అంశాలను కూడా జోడించారు.

ఈ ప్రాంతం 15 వేల ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌కు ఆనుకుని ఉండటం వల్ల..పర్యావరణపరంగానూ ప్రాముఖ్యత సంతరించుకుంది.ఈ డిస్ట్రిక్ట్‌లో క్రీడా మైదానాలతో పాటు..థీమ్ పార్కులు,రిసార్టులు,రాజీవ్ జూలాజికల్ పార్కును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇది హైదరాబాద్‌కు వినోద, పర్యాటక రంగంలో కొత్త ఆకర్షణను తీసుకురానుందిఈ క్రీడా, వినోద కేంద్రం మొత్తం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న నెట్‌జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ లో భాగంగా ఉంటుంది. మొత్తం 765 చదరపు కి.మీ. విస్తీర్ణంలో, 30 వేల ఎకరాల్లో 'వర్క్, లివ్, లెర్న్ అండ్ ప్లే' సూత్రాలతో ఈ నగరం అభివృద్ధి చెందుతుంది. ఈ విధంగా.. అంతర్జాతీయ క్రీడా వేదికలు భవిష్యత్తు నగరంలో అంతర్భాగంగా ఉండబోతున్నాయి.

దశ
నిజం.. నిర్భయంగా..

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన మెట్పల్లి కరాటే విద్యార్థులు

దశ, మెట్ పల్లి : జగిత్యాల జిల్లా పొన్నాల లోసోమవారం పవన్ కరాటే అకాడెమీ ఆర్గనైజర్ పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 53 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెట్ పల్లి కి చెందిన 23 మంది కరాటే విద్యార్థులు వివిధ విభాగాల్లో 9 బంగారు పథకాలు, 5 వెండి పథకాలు, 9 కాంస్య పథకాలు గెలుపొందారు. అలాగే అత్యధిక బంగారు పథకాలు సాధించినా వంశినాయుడు మాస్టర్ కరాటే అసోసియేషన్ కు ఓవరాల్ ఛాంపియన్ షిప్ కప్ కైవసం చేసుకున్నారు.అనంతరం టోర్నమెంట్ ప్రధాన జడ్జ్ రచ్చ శ్రీనివాస్ మాస్టర్,ఆర్గనైజర్ పవన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా విద్యార్థులకు పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు. వివిధ జిల్లాల నుండి 500 మంది కరాటే విద్యార్థులు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎం.ఎల్.ఏ సంజయ్ కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్ పవన్, శ్రీనివాస్, లింగయ్య, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు నవీన్, వంశీనాయుడు, విశ్వ తేజ కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

03
మంగళవారం
9-12-2025
WWW.DASHANEWS.COM

లక్ష కోట్ల పెట్టుబడికి ట్రంప్ కంపెనీ

❖ *"డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టాలని*

దశ, హైదరాబాద్ : రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా రెండు రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సోమవారం అట్టహాసంగా ప్రారంభం అయింది. డొనాల్డ్ ట్రంప్ తరచూ పోస్టులు చేసే ట్రూత్ సోషల్‌ను కూడా ఈ కంపెనీ నిర్వహిస్తోంది. కాగా, హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. సిటీలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టాలని చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

రూ. 25 వేల కోట్లతో అదానీ డేటా సెంటర్..

ఈ సదస్సులో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ కూడా భారీ ప్రకటన చేశారు. రూ. 25 వేల కోట్ల పెట్టుబడితో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ. 4 వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు.మరోవైపు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు 44 పైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన కంపెనీల నుంచి ప్రతినిధుల బృందాలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. అమెరికా నుంచే వివిధ కంపెనీలకు చెందిన 46 మంది ప్రతినిధులు వస్తున్నారు. రెండు రోజుల సదస్సులో మొత్తం 27 అంశాలపై చర్చలు జరగనున్నాయి. అందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. సదస్సు నిర్వహిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణమంతా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. కాగా తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండిపోయేలా గ్లోబల్ సమిట్ డెలిగేట్లకు ప్రత్యేక సావనీర్లుతో కూడిన బహుమతిని అందించనున్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

❖ *బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్*

దశ, మెట్ పల్లి: న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన ఆయన రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ, సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ఇప్పుడు ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ.లు 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు కృషి చేస్తానని తెలిపారు.

న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, హెల్త్ కార్డు లేని వారికీ మరియు నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు మరియు 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైదరాబాద్ లో తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 సిఆర్పిసి వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందువలన దాని దాని

సవరణ కొరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తెస్తానాని తెలుపుతూ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవుటకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం లక్ష్మారెడ్డి, కోటగిరి వెంకట స్వామి, కట్టా నర్సాగౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, వాల్గాట్ మహేష్, సామ అనిరుద్ తదితరులు ఉన్నారు.

నల్గొండలో హనీ ట్రాప్

❖ *లక్షలు కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు*

❖ *మోసపోయిన రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం*

దశ, నల్గొండ: ఉమ్మడి జిల్లాలో గత కొన్ని రోజులుగా పోలీసుల కు హనీ ట్రాప్ ఫిర్యాదులు 30వరకు రాగా, ఫిర్యాదు చేయని బాధితులు చాలామందే ఉన్నారని సమాచా రం. ఈ వలలో చిక్కుకున్న వారిలో యాదాద్రి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత ఉండగా, జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి రూ.3లక్షల వరకు కిలాడీకి చెల్లించాడు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెం దిన ఇద్దరు పిల్లల తండ్రి కూడా ఈ వలలో చిక్కుకొని చివరికి పోలీసులను ఆశ్రయించాడు. లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ లేడి ట్రాప్ లో ఎంతో మంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు పడ్డారు. లక్షలకు లక్షలు

కోల్పోయారు..ఇప్పటికే ఈ మహిళపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఈవిడ గారి వ్యవహార శైలి చూసి.. సదరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దూరం పెట్టాడు. ఈ కి లేడిని హయత్ నగర్ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఎలక్ట్రిక్ వాహనాలకు బలమైన ప్రోత్సాహం

❖ *మంత్రి పొన్నం ప్రభాకర్*

దశ, హైదరాబాద్: తెలంగాణ కొత్త ఆశయంతో పురోగమిస్తున్నందున మా ప్రభుత్వం క్లీన్ మొబిలిటీని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా, ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రత మరియు పట్టణ నివాసయోగ్యతకు ప్రాథమిక స్తంభంగా చూస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్లోబల్ సమ్మిట్ లో అయన మాట్లాడారు. తెలంగాణ 2047 నాటికి జీరోఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలి. మేము సురక్షితమైన, స్మార్ట్, డిజిటల్, పారదర్శకమైన మరియు స్థిరత్వ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానించబడిన రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం. ఇందులో ఆధునికీకరించబడిన మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికతలు మరియు బలమైన పాలన సంస్కరణలు ఉన్నాయి.

ఎలక్ట్రిక్ వాహనాలకు బలమైన ప్రోత్సాహం.

ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడానికి, తెలంగాణ దేశంలో అత్యంత ఉదారమైన ఇవి ప్రోత్సాహక విధానాలలో ఒకదాన్ని ప్రవేశపెట్టింది. జీవో. ఎంఎస్. నం. 41 16.11.2024 కింద, మేము డిసెంబర్ 31, 2026 వరకు అన్ని ఇవి లకు రోడ్డు పన్ను మరియు రిజిస్ట్రేషన్ రుసుమును 100% మినహాయింపు మంజూరు చేసాము. ఇది ఇవి స్వీకరణలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడిందని అన్నారు. ఇవివ్యాప్తి 0.60% డిసెంబర్ 2023,నుండి 1.39% నవంబర్ 2025,కి పెరిగింది. డిసెంబర్ 2023 మరియు నవంబర్ 2025 మధ్య, రూ. 806.85 కోట్ల విలువైన పన్ను రాయితీలు 1,59,304 ఈవీ కు మద్దతు ఇచ్చాయి.

బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి

❖ *ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ*

దశ, కామేపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడానికి పార్టీ శ్రేణులంత ఏకతాటిపై నిలబడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం కామేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య నివాస గృహంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి మార్పు వస్తుందని ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించగా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాలు అవినీతి పాలనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

సౌతాఫ్రికాతో టీ20 తొలి టెస్ట్

❖ *భారత జట్టులో భారీ మార్పులు*

దక్షిణాఫ్రికాతో సుదీర్ఘ పోరాటంలో భాగంగా టీమ్ఇండియా మరో కీలక సిరీస్‌కు సిద్ధమైంది. మొన్నటి వరకు వన్డే ఫార్మాట్‌లో తలపడిన ఇరు జట్లు, రేపటి (డిసెంబర్ 9) నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనున్నాయి. రేపు కటక్‌లోని బారాబటి స్టేడియం వేదికగా రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్య సారథ్యం, కీలక ఆటగాళ్ల రీఎంట్రీఈ టీ20 సిరీస్‌కు విధ్వంసకర బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, కీలక ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం భారత శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతోంది. మెడ నొప్పి గాయం కారణంగా జట్టుకు దూరమైన ఓపెనర్ శుభ్‌మన్ గిల్ పూర్తిగా కోలుకుని తిరిగి వచ్చాడు. రేపటి మ్యాచ్‌లో అతడు యువ ఆటగాడు అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. పేస్ అటాక్‌ను బలోపేతం చేస్తూ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా తిరిగి జట్టులో చేరబోతున్నారు. బ్రేకర్ కోసం పోరుఇప్పటికే భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన టెస్టు, వన్డే

సిరీస్‌లు 11తో సమమై ఉన్నాయి.సిరీస్విజేతటెస్ట్ సిరీస్దక్షిణాఫ్రికావన్డే సిరీస్భారత్ఈ నేపథ్యంలో, డిసెంబర్ 9 నుంచి 19 వరకు జరగనున్న ఈ ఐదు టీ20ల సిరీస్ బ్రేకర్ (నిర్ణయాత్మక పోరు) కానుంది. టీ20 ట్రోఫీని ఎవరు గెలుచుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అభిమానులు ఈ రసవత్తర పోరు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

'క్యాండిడేట్స్'కు అర్హత సాధించిన ప్రజ్ఞానంద

భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద మరో మైలురాయిని అధిగమించాడు. 2025 ఫిడే సర్క్యూట్‌లో అగ్రస్థానంలో నిలవడం ద్వారా, అత్యంతప్రతిష్ఠాత్మకమైన 2026క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించాడు. ఈ తాజా విజయం చెస్ ప్రపంచంలో ప్రజ్ఞానంద స్థానాన్ని మరింత సుస్థిరం చేసింది. ఇటీవల సొంతగడ్డపై జరిగిన ప్రపంచకప్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ప్రజ్ఞానంద, వెంటనే తన ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. తాజాగా ముగిసిన లండన్ చెస్ క్లాసిక్ 2025 టోర్నమెంట్‌లో అతడు ఉమ్మడి విజేతగా నిలిచాడు. ఈ అద్భుత ప్రదర్శన అతనికి క్యాండిడేట్స్ టోర్నీలో బెర్త్‌ను ఖాయం చేసింది. 2026 మార్చిఏప్రిల్ మధ్య జరగనున్న ఈ క్యాండిడేట్స్ టోర్నీలో మొత్తం ఎనిమిది మంది అగ్రశ్రేణి ఆటగాళ్లు పోటీపడతారు. ఈ టోర్నీ విజేత ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ప్రస్తుత ఛాంపియన్‌ను సవాల్ చేసే అవకాశం

పొందుతాడు. ప్రజ్ఞానందతో కలిపి ఇప్పటివరకు మొత్తం ఏడుగురు ఆటగాళ్లు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి క్వాలిఫై అయ్యారు. ఎనిమిదో స్థానం కోసం క్వాలిఫికేషన్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఆగస్ట్ 1, 2025 నుంచి జనవరి 1, 2026 వరకు ఫిడే స్టాండర్డ్ రేటింగ్ లిస్ట్‌ల ఆధారంగా అత్యధిక ఆరు నెలల సగటు రేటింగ్ ఉన్న ప్లేయర్ ఆ స్థానాన్ని దక్కించుకుంటాడు. పురుషుల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు ప్రజ్ఞానంద అర్హత సాధించగా, మహిళల క్యాండిడేట్స్ టోర్నీలో కూడా భారత్ నుంచి ముగ్గురు క్రీడాకారిణులు క్వాలిఫై కావడం విశేషం.వీరు ముగ్గురూ మహిళల విభాగంలో టైటిల్ కోసం పోటీపడనున్నారు. భారత చెస్ క్రీడకు ఇది స్వర్ణయుగమని చెప్పవచ్చు. యువ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికలపై తమదైన ముద్ర వేయడం దేశానికి గర్వకారణం.

సినిమా దశ

బాబాయ్ VS అబ్బాయ్

వచ్చే ఏడాది మార్చిలో స్టార్ హీరోల సినిమాలు రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి. రామ్ చరణ్‌బుచ్చిబాబు కాంబోలో వస్తున్న పెద్ది సినిమా మార్చి 27న రిలీజ్ కానుంది. దీనిపై ఇప్పటికే అధికారిక ప్రకటన కూడా వచ్చింది. ఇక నాని నటించిన ది ప్యారడైజ్ సినిమా కూడా మార్చి 26వ తేదీన రిలీజ్ కానుంది.ఈ రెండు సినిమాలు ఇప్పటికే అధికారికంగా తమ రిలీజ్ తేదీలను ప్రకటించాయి. దీంతో రాంచరణ్, నాని సినిమాల మధ్య క్లాష్ ఏర్పడుతుందని అందరూ చర్చించుకున్నారు. ఇంతలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎంట్రీ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కూడా మార్చిలోనే రిలీజ్ కానుందట.

పెద్ది రిలీజ్ తేదీ రోజే ఈ సినిమాను రిలీజ్ చేస్తారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏప్రిల్ 15వ తేదీన ఈ మూవీ రిలీజ్ చేస్తారని ముందుగా ప్రకటించారు. కానీ కాస్త ముందుగానే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయట. అంటే బాబాయి వర్సెస్ అబ్బాయి అన్నట్లుగా ఫైట్ ఉండబోతుందని చర్చ కూడా జరుగుతోంది. అయితే



అలా జరగదని సినీ విశ్లేషకులు చెబుతున్నారు.ఒకే కుటుంబం నుంచి వచ్చే హీరోల సినిమాలు ఒకే రోజు రిలీజ్ చేయబోరని అంటున్నారు. మార్చి 27వ తేదీన ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అయి, పెద్ది సినిమా ఏప్రిల్‌లో రాబోతున్నట్లు కూడా టాక్ వినిపిస్తోంది. మరి ఏ సినిమా ముందు రాబోతుందో చూడాలి.

మెగాస్టార్‌తో విక్టరీ వెంకటేష్

చిరంజీవి, నయనతార నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమా సంక్రాంతికి కానుకగా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఈ మూవీలో ఒక ప్రధాన పాత్ర ఉందని చిరంజీవితో నేను చెప్పాను. దీంతో వెంకటేశ్‌ను ఎంపిక చేయాలని ఆయన పట్టుబట్టారు. ఆయన ఇమేజ్‌కు తగ్గకుండా ఆ పాత్ర కోసం మరింత లోతుగా పనిచేశాను. వెంకీ దాదాపు 20 నిమిషాల పాటు తెరపై కనిపిస్తారు. చిరంజీవి, వెంకటేశ్ కలిసి నటించిన క్లైమాక్స్ సీన్స్ అభిమానులను తప్పకుండా అలరిస్తాయి. వారిద్దరూ కలిసి చేసే డ్యాన్స్, పంచే కామెడీకి ఫిదా అవుతారని చెప్పారు. దీంతో అటు మెగాస్టార్ ఫ్యాన్స్, ఇటు వెంకటేష్ ఫ్యాన్స్ తమ అభిమాన హీరోలను ఒకే స్క్రీన్ పై చూసేందుకు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
04
మంగళవారం
09-12-2025
WWW.DASHANEWS.COM

కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

దశ, వరంగల్: వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నగరంలోని ప్రముఖ కాలనీలు, రహదారులు, అపార్ట్‌మెంట్ల వద్ద పోలీసులు దిగ్బంధం చేసి సోదాలు నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో స్వయంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. పోలీసులు అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు, వాహనాలను ఖచ్చితంగా పరిశీలిస్తున్నారు. అనుమానితుల కార్యకలాపాలు, అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచన ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వరంగల్ సీపీ ప్రజలకు సూచించారు. నగరంలో శాంతి భద్రతలు కాపాడటం కోసం ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.

అభయ హస్తం కాదు..
భస్మాసుర హస్తం

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి ఏదీ జరగలేదని మండిపడ్డారు. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని, పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు..మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. మరిన్ని కనుగొనండి హైదరాబాద్ వార్తల కవరేజ్ పవర్ బ్యాంకులు వార్తాపత్రిక యాక్సెస్ అంతర్జాతీయ వార్తల సేవ ప్రకటనల సేవలు ట్రావెల్ బ్యాగులు ల్యాప్‌టాప్‌లు (వార్తల కోసం) ఆధ్యాత్మిక పుస్తకాలు కెరీర్ గైడెన్స్ ప్లాట్‌ఫామ్ ఈపేపర్ యాక్సెస్ కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడని, అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం అవ్వలేదని అన్నారు. ఐటిఐ, ఐటి, ఐఐటికి తేడా తెలియని సిఎం మనకు దొరికారని, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్నారని.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. పిల్లలు పుట్టాక కల్యాణలక్ష్మి చెక్కులు ఇస్తున్నారని, ఈ ప్రభుత్వం కల్యాణలక్ష్మి కింద రూ.980 కోట్లు బకాయి పడిందని అన్నారు. రుణమాఫీ పూర్తిగా చేసినట్టు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం అని సవాల్ విసిరారు. అందాల పోటీలు పెట్టి రాష్ట్రం పరువు తీశారని, పోటీ నుంచి మధ్యలోనే తప్పుకుని మిస్ ఇంగ్లండ్ వెళ్లిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు పెరిగాయని హరీశ్ రావు ధ్వజమెత్తారు.

ఫ్యూచర్ సిటీకి
అన్నపూర్ణ స్టూడియో తరలింపు

దశ, హైదరాబాద్:
ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో నాగార్జున ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట ఆయన ఫ్యూచర్ సిటీకి వచ్చారు. అక్కడ ముఖ్యమంత్రితో కలిసి స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాంమని ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనడం సంతోషంగా ఉందిని..ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్ నేను చదివాను, చాలా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడ ఒక ఫిలిం హబ్ ని కూడా తయారు చేయాలని చర్చలు జరుగుతున్నాయని. అన్నపూర్ణ స్టూడియోస్ ని కూడా ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తామన్నారు.
అయితే కొత్తగా ఫ్యూచర్ సిటీలో అన్నపూర్ణ స్టూడియోను నిర్మిస్తారా లేకపోతే..పూర్తిగా బంజారాహిల్స్ నుంచి తరలిస్తారా అన్నది క్లారిటీ లేదు

బెంగళూరు తర్వాత
హైదరాబాదే

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.

దశ, హైదరాబాద్:దేశీయ ఐటీ ఎగుమతుల్లోబెంగళూరు 40శాతంవాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందని డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరానికి ఏం కావాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసిందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం, దక్షిణ భారతదేశ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా గణనీయమైన వాటాను కలిగి ఉందని అన్నారు. కాలిఫోర్నియా వంటి ప్రపంచస్థాయి నగరాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మరింత దృఢంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో తాను ఈ సదస్సుకు వచ్చానని ఆయన పేర్కొన్నారు.

ప్రముఖులకు రోబో ఆహ్వానం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' ప్రారంభమైంది. ఈ సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సినీ నటుడు నాగార్జున, దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తదితరులు హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన ప్రముఖులను 'రోబో' ఆహ్వానించడం అందరినీ ఆకట్టుకుంది. ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సదస్సు నేడు, రేపు కొనసాగుతుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. సదస్సు ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడకి చేరుకుని స్టాళ్లను పరిశీలించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఈ సదస్సులో వివరిస్తారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్
సమ్మిట్ ప్రారంభం..

మొదటి పేజీ తరువాయి

ఈ సదస్సులో భాగస్వామి అవుతున్నారు. అంతకుముందు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడున్న వారిని పలకరించి, వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయ, వ్యాపార, సినీ, క్రీడా సహా ఇతర రంగాలకు చెందిన వారు ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొని సందడి చేశారు. వెయ్యి వరకు వాహనాలు పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నటుడు నాగార్జున తదితర ప్రముఖులు హాజరయ్యారు.తెలంగాణలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు రెండు వేల మంది అతిథులు ప్రారంభ వేడుకకు హాజరుకానుండటంతో అక్కడ మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. అత్యాధునిక

హంగులతో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేశారు.. మరికాసేపట్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారు.. తెలంగాణలో ఉన్న పెట్టుబడుల అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారం, కంపెనీలకు ప్రోత్సాహకాతో పాటు తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందించిన విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యత గురించి సదస్సుకు హాజరైన అతిథులకు సీఎం రేవంత్ రెడ్డి వివరిస్తారు.మౌలిక సదుపాయాల కల్పనతోపాటు స్వదేశీ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, అభివృద్ధి, పరిశోధన, రంగాల్లో తెలంగాణతో భాగస్వామ్యంపై చర్చిస్తారు. రెండ్రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్ల వారీగా ప్రముఖులు ప్రసంగించనున్నారు. కొన్ని విషయాలపై కీలక చర్చ జరగనుంది. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కోటి మంది మహిళల్ని కోటీశ్వరుల్ని చేయడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవృద్ధికి తెలంగాణ చేయాల్సిన కార్యాచరణపై విజన్ డాక్యుమెంట్ లో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించనున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ సమ్మిట్ సందర్భంగా దాదాపు 6,000 మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. డీజీపీ వెల్లడించిన వివరాల ప్రకారం, సదస్సు జరిగే ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్ జోన్లు మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో భద్రతను పర్యవేక్షించడానికి అడిషనల్ డీజీపీలు (ADGPs), ఇన్స్పెక్టర్ జనరల్స్ (IGs), మరియు మరో 10 మంది ఐపీఎస్ (IPS) అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారు. అంతర్జాతీయ అతిథులు, ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

చైనా, జపాన్ తోనే మా పోటీ.

తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ:సీఎం రేవంత్ రెడ్డి.

దశ, హైదరాబాద్:సోనియా, మన్మోహన్ సారథ్యంలో తెలంగాణ కల సాకారం అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్‌లో సోమవారం గ్రాండ్‌గా ప్రారంభమవ్వగా.. సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమకు మహాత్మాగాంధీ, అంబేద్కర్ స్ఫూర్తి అని, అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి కొత్త లక్ష్యాలు నిర్దేశించుకున్నామన్న ఆయన.. ఆర్థిక వేత్తల అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాట్లు చెప్పారు. విజన్ డాక్యుమెంట్‌కు సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారని, తాము కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నట్లు చెప్పారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నట్లు రేవంత్ తెలిపారు."దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి మనమేం సాధించగమో చెప్పాలని నిపుణులను కోరా.ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్2047 దార్శనికతకు బీజం పడింది. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం... ప్రజల మద్దతు కోరుతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నాం. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. మంచి సానుకూల వాతావరణం ఉంది. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నాం. 2047 నాటికి

భారతదేశ GDPలో 10% వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది మా లక్ష్యం. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం... ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించాం. మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం" అని రేవంత్ పేర్కొన్నారు.

ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభం పై..
విచారణకు సుప్రీంకోర్టు నో..

మొదటి పేజీ తరువాయి

కనిపిస్తోందని, ఇది సంక్షోభాన్ని తగ్గించే దిశగా ప్రయత్నాలు చేపట్టినట్లే అని పేర్కొన్నారు.ఇండిగో విమానాల రద్దు, ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. CJI సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి కూడా ఈ కేసును విచారిస్తున్నారు. విమానాశ్రయాల్లో ప్రజలు చిక్కుకుపోయారని, వారికి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.'ఇండిగో విమానాల రద్దు, లక్షలాది ప్రయాణికులకు సమస్యలు చాలా తీవ్రమైన విషయం. లక్షలాది మంది ప్రజలు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ విషయం మాకు తెలుసు. కానీ కేంద్ర ప్రభుత్వం సకాలంలో కొన్ని చర్యలు తీసుకుంది. ధర్మాసనం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుంది. ప్రజలకు రీఫండ్ సైతం అందలేదు. ఇలాంటి చర్యలు ఉపేక్షించకూడదు'

అని ఢిల్లీ హైకోర్టును లాయర్ కోరారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డి కె ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావ్ గడేలాతో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ కోసం ఈ కేసును లిస్ట్ చేసింది. ప్రభుత్వం ఇప్పటికే ఈ విషయంలో ఆదేశాలు జారీ చేసిందని హైకోర్టు తెలిపింది. రెండు రోజుల తరువాత తాజా పరిస్థితిపై ఢిల్లీ హైకోర్టు ఇండిగోకు విరుద్ధంగా దాఖలైన పిటిషన్ విచారించనుంది.

శివారు ప్రాంతాల్లో
కనిపించని హడావిడి..

మొదటి పేజీ తరువాయి

దుండిగల్, కొంపల్లి, తూముకుంట, దమ్మగూడ, నాగారం, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయి. కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలు మాత్రమే మిగిలాయి. రాజకీయ నాయకులుగా ఎదగడానికి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, పట్టణాలలో కౌన్సిలర్ పదవులు తొలిమెట్టుగా భావిస్తారు. స్థానిక సంస్థల వల్ల అనేకమందికి పదవులు లభిస్తాయి. జి హెచ్ ఎం సి లో మున్సిపాలిటీలు విలీనం వల్ల ఆశావహుల అవకాశాల మీద దెబ్బ పడింది. గతంలో ఒక మునిసిపాలిటీలో 30 వార్డులు ఉండటం వల్ల 30 మందికి పదవులు లభించేవి.అదనంగా కో ఆప్షన్ పదవులు కూడా వచ్చేవి. కానీ గ్రేటర్ హైదరాబాదులో విలీనంతో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పదవులు వచ్చే అవకాశం ఉంటుంది. కిందిస్థాయి వారికి పదవులు వచ్చే అవకాశం ఉండదు. డబ్బున్న వారికి మాత్రమే పోటీ చేయడానికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుత తాజా పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు విలీనం ఒకేసారి జరగడంతో రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీలలో తమ గ్రామాలను విలీనం చేయకుంటే ప్రస్తుతం తమ గ్రామాలలో కూడా ఎన్నికల సందడి ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి తమ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనంతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు.